తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
29 మార్చి 2025
పేజీలు : 9

# ఆత్మీయతకు ప్రతీక ఇఫ్తార్



## ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, మార్చి 28 (జనం సాక్షి):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేస్తున్న ఇఫ్తార్ విందులలో భాగంగా శుక్రవారం జడ్చర్ల చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ పండుగ ఏదైనా కుల మతాలతో సంబంధం లేకుండా అందరూ ఆస్వాదించడం తెలంగాణ ప్రజల ప్రత్యేకత అని, ఇలాంటి విందులతో ప్రజల మధ్య మతసామరస్యం వెల్లివిరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో 'యూనియన్ బ్యాంక్' బ్రాంచ్



**వనపర్తి బ్యూరో మార్చి 28 జనంసాక్షి** కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణతో కలిసి రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం (ఐడిఓసీ)లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ బ్యాంక్ ద్వారా ప్రతి రోజు నగదు, డిజిటల్ లావాదేవీలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు వినియోగించుకోవాలని తెలిపారు. బ్యాంక్ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, డిపిఆర్ఓ సీతారాం, ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే, ఏ ఎల్ డి ఎం సాయి, బ్రాంచ్ మేనేజర్ సతీష్, ఇతర బ్యాంక్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కేసులో వ్యక్తికి జీవిత ఖైదీ




9లో..

**గద్వాల నడిగడ్డ, మార్చి 28 (జనం సాక్షి)** మహిళను బెదిరించి కిరోసిన్ పోసి నిప్పం టించడం ద్వారా చావుకు కారణమైన కేసులో నిందితుడికి జీవిత కాల జైలు శిక్షా, రూ.10 వేల జరిమానాను అడిష నల్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి మహబూబ్ నగర్ విధించిన్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం నాడు ఎస్పీ కోర్టు తీర్పును వెల్లడించారు. ధరూర్ మండల కేంద్రానికి చెందిన మాల బీసమ్మ అను మహిళ తో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న అదే గ్రామానికి చెందిన చాకలి వెంకటన్న మహిళ కొన్ని రోజుల నుండి ఇతర వ్యక్తులతో తిరుగుతుందని వేధించేవాడు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 28 (జనం సాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాజీవ్ యువ వికాసం" స్వయం ఉపాధి పథకాలకు సంగారెడ్డి జిల్లాలోని షెడ్యూలు కులాలు (ఎస్సీ), షెడ్యూలు తెగులు (ఎస్టి), అల్పసంఖ్యాక వర్గాల (మైనారిటీ), వెనుకబడిన తరగతుల(బిసి), ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఇబీసీ, ఈ డబ్ల్యూ ఎస్) కార్పొరేషన్ల, ఫెడరేషన్ లకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ పథకం ద్వారా గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు రుణం పొందవచ్చని అన్నారు. 50 వేల రూపాయల లోపు విలువ చేసే యూనిట్ కు 100 శాతం సబ్సిడీ వర్తిస్తుందని, లక్ష రూపాయల లోపు యూనిట్ కు 90 శాతం సబ్సిడీ, 2 లక్షల యూనిట్ కు 80 శాతం సబ్సిడీ, 4 లక్షల వరకు విలువ చేసే యూనిట్ కు 70 శాతం సబ్సిడీ వర్తిస్తుందని వివరించారు. అభ్యర్థులు వ్యవసాయేతర పథకాలకు సంబంధించిన యూనిట్ల స్థాపనకై 21-55 ఏళ్ళ వయస్సు, వ్యవసాయ ఆధారిత పథకాలకు 21-60 ఏళ్ళ వయసు కలిగి ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నట్లయితే కుటుంబ వార్షిక ఆదాయము రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షల లోపు ఉన్న వారు అర్హులని, బ్యాంక్ సమ్మతి తప్పనిసరిగా ఉండాలన్నారు. దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను తప్పనిసరిగా జత చేయవలెనని అన్నారు. ఆసక్తి గల వెనుకబడిన వర్గాల నిరుద్యోగ యువతీ, యువకులు https: //tgobmmsnew. cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో 2025 ఏప్రిల్ 5వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను అర్జీదారు డౌన్ లోడ్ చేసుకొని, దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను జత చేసి సంబంధిత మండల ఎంపిడిఓ లకు, మున్సిపల్ కార్యాలయ ములో అందజేయాలన్నారు. ఇట్టి అవకా శాన్ని జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 28 ( జనం సాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియపై లబ్ధిదారులకు మెదక్ మండలం బాలనగర్ గ్రామంలో హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో గల బాల్ నగర్ లో హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ గృహ నిర్మాణ ప్రక్రియను పరిశీలించి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన కార్యక్రమంలో హౌసింగ్ ఎండివీపీ గౌతమ్ పాల్గొని మాట్లాడారు. బాలనగర్ గ్రామంలో అర్హత గల వారికి 117 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవాలని లక్ష్యంగా ముందుకు పోతుందని తెలిపారు. వివిధ దశలలో పురోగతిలో ఉన్న ఇండ్లకు లబ్ధిదారులే ఫోటో తీసి పంపిన యెడల వారి ఖాతాలలో దశలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. మీ ఇంటికి ఎంత ఖర్చు అవుతుందో అంతే పెట్టుకోవాలని అదనంగా ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని హితవు పలికారు. ఇసుక ఫ్రీగా లభిస్తుందని రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు చెల్లిస్తే సరిపోతుందన్నారు, స్వయంగా హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ ఇందిర మైండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించడంతో క్షేత్రస్థాయిలో ఇండ్ల నిర్మాణ ప్రక్రియ సత్ఫలితాల దిశగా ముందుకు పోతుందన్నారు.

# ముస్లింలకు జగ్గారెడ్డి ఇఫ్తార్ విందు

**సదాశివపేట మార్చి 28(జనం సాక్షి)** సదాశివపేట పట్టణంలోని పిట్టలకేరి మజీద్ వద్ద, మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ముస్లింల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందజేయడం చేరిన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ రామా గౌడ్, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మాజీ కౌన్సిలర్లు రాయపాడు రమేష్, పట్లూరి నాగరాజుగౌడ్, శంకర్ గౌడ్, గుండు రవి, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్, నాయకులు తుల్జారాం, విష్ణువర్ధన్ రెడ్డి, మైనార్టీ నాయకులు మగ్గం పటేల్, అశ్వక్ హుస్సేన్, హైటెక్ ఖదీర్, నిస్సాత్, వాజిద్, బసీం దాదా, సాబీర్, లతీఫ్, చోటు బాయ్, శేజ్జి, ఖలీల్, హాజీ తదితరులు పాల్గొన్నారు.



# సుందరం.. సుమనోహారం...



- ఆధ్యాత్మిక నిలయం.. జంగమయ్య గుట్ట
- దైవ చింతనలో జీవితం 'పరిపూర్ణం'
- భక్తుల సహకారంతో దినదినాభివృద్ధి
- ఏప్రిల్ 1 యాత్ర నివాస్, ముఖద్వారం, గోశాల ప్రారంభం
- శివాచర్య మహా స్వామి జన్మ దిన వేడుకలు
- హాజరు కానున్న వివిధ మఠాల మహా స్వాములు

**సంగారెడ్డి ప్రతినిధి,మార్చి 28 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని తంగడపల్లి జంగమయ్య గుట్టని కోటి బిల్వ లింగేశ్వర గురు గంగాధర మహా స్వామి ఆశ్రమం సుందరంగా.. సుమనోహరంగా విరాజిల్లుతుంది. సంగారెడ్డి జిల్లాలోని శ్రీ గురు గంగాధర ఆశ్రమం దిన దినాభివృద్ధి చెందుతోంది. సుమారు 40 సంవత్సరాల క్రితం ఎలాంటి సౌకర్యం లేని రోజుల్లో శ్రీమద్ ఘనలింగ చరపట్టాధ్యక్షులు గురు గంగాధర శివాచార్య మహాస్వామి ఆశ్రమం ఏర్పాటు చేశారు. భక్తుల చేయూతతో ఆశ్రమం దినదినాభివృద్ధి చెందుతూ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతోంది. భక్తుల సహకారంతో ఆశ్రమంలో అన్ని వసతులు కల్పిస్తుండడంతో ఆశ్రమం దినదినాభివృద్ధి చెందుతూ భక్తులు పెరుగుతున్నారు. ఆశ్రమ ప్రాంగణంలో మార్కండేయుడు, పార్వతి శివుడు, విగ్నేశ్వరుడు తదితర దేవత మూర్తులను ప్రతిష్టించారు.

**భక్తులచే జన్మదిన వేడుకలు**

శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి 30వ జన్మదినం ఘనంగా నిర్వహించడానికి భక్తులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 1 మంగళవారం ఉదయం నుంచి ఆశ్రమ ప్రాంగణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మహాస్వామికి జన్మదినం సందర్భంగా తులాభారం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారు. ఆశ్రమానికి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు భక్తులు సిద్ధం చేస్తున్నారు.

**కార్యక్రమాల వివరాలు**

ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం 165వ జాతీయ రహదారి సూరారం వెళ్లే దారిలో ఆశ్రమ ముఖద్వారం గురువులచే ప్రారంభోత్సవం సాయంత్రం 5:30 గంటలకు నూతనంగా నిర్మించిన యాత్ర నివాస్ ప్రారంభోత్సవం, నూతనంగా నిర్మించిన గోశాల ప్రారంభం,తోట నీలకంఠం శెట్టి కుటుంబ సభ్యులచే గోపూజ కార్యక్రమం, శరస్థల బ్రహ్మ1088 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి 30వ జన్మదినం సందర్భంగా ధార్మిక సభ, సాంస్కృతిక కార్యక్రమాలు, బడం పేట , క్యాసారం, తంగేడ పల్లి, మిల్గిరిపేట గ్రామాలకు చెందిన భక్తులు తులాభారం కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు మహా





ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

**ప్రత్యేక ఆహ్వానితులు :** పూజ శ్రీ శ్రీ శిరస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీ గురు కొట్టురేశ్వర శివాచార్య మహాస్వామి ఎల్వైరి, పూజ శ్రీ శిరస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీ వీరేశ్వర శివాచార్య మహాస్వామి ధనసిరి, పూజ శ్రీ శ్రీ శిరస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీ అభినవ కార్తికేశ్వర శివాచార్య మహాస్వామి మల్కేడ్ , డాక్టర్ చెన్న బసవ ప్రభు మహా స్వామి , ఆలంపల్లి, దూదిని, పూజ శ్రీ వైరాగ్య శిఖామణి అవధూత శ్రీశ్రీ దత్తగిరి మహారాజ్ బత్తిపూర్, పూజ శ్రీ శ్రీ వేదమూర్తులు తాతలు హాజరుకానున్నారు.

**ముఖ్య అతిథులు :** కర్ణాటక రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి శరన్ ప్రకాష్ పాటిల్, జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, బీదర్



పార్లమెంట్ సభ్యులు సాగర్ ఖండ్రే, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీమంత్రి హరీష్ రావు, గురు మెట్కాల్, టి జి ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జహీరాబాద్ మాజీ ఎంపీ బేబీ పాటిల్ హాజరుకానున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ జిల్లా యువజన సాదుల పవన్ కుమార్**

**నంగునూరు మార్చ్ 28 జనం సాక్షి :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం హర్వులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ యువతకు రాజీవ్ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణ యించిందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని పేర్కొన్నారు. కేటగిరి - 1 కింద రూ , లక్ష వరకు రుణం అందించి, 80% రాయితీ ఇస్తుందని, క్యాటగిరి -2 కింద రు, లక్ష నుంచి రూ ,2, లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70% రాయితీ కల్పిస్తుందని, కేటగిరి-3 కింద రూ , 2, లక్షల నుండి రూ ,3, లక్షల వరకు రుణాలను అందజేసి 60% రాయితీ ఇవ్వనుందని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న, ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, యువత అర్హులైన వారందరూ వచ్చేనెల ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు



చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలానికే ఉద్యోగాలతోపాటు ఉపాధి కల్పనపై దృష్టి పెట్టిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10లక్షలకు పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పేదలకు సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాల అమలుకు రేవంత్ సర్కార్ సన్నద్ధం అయిందన్నారు.

## జడిమల్కాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**మొగుడంపల్లి, మార్చి 28(జనం సాక్షి):** మండల పరిధిలోని జాడిమల్కాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి.గ్రామంలోని ప్రధాన రహదారిపై రూ. 20 లక్షల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,నాయకులు మాట్లాడుతూ, సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయ్యాక గ్రామస్థులకు రవాణా సమస్యలు తీరుతాయని,రోడ్డు గుంతలు, మురుగు సమస్యలు తగ్గుతాయని తెలిపారు.గ్రామ అభివృద్ధిలో ఇది ఒక కీలకమైన ముందడుగుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముకుంద్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ బస్వరాజ్,వార్డు మెంబర్ శరణప్ప,యూత్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్,శివారెడ్డి, కిష్టమయ్య,రాజీవన్ రెడ్డి,మల్లన్న, వెంకట్,శేఖర్ గౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి



**కూలీలతో మాట్లాడుతున్న ఏపీవో రాజ్ కుమార్**

**చిన్న శంకరంపేట్ మార్చి 28, (జనం సాక్షి)** ఉపాధి హామీ పథకం పనులు నిర్వహించే కూలీలు ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న శంకరంపేట గ్రామం సూరారం, బాగిర్తి పల్లి, గ్రామాలలో ఏపియం రాజ్ కుమార్ ఉపాధి కూలీలను పనులను ఫీల్డ్ అసిస్టెంట్లు రామకృష్ణారెడ్డి, నరేష్ గౌడ్ , తో పరిశీలించారు. శుక్రవారం మండలంలోని సూరారం ,గ్రామాలలోని ఉపాధి హామీ పనులో ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు పలు సూచనలు సూచించారు .ఎండ నుంచి కాపాడుకునేందుకు తనకు రక్షణతో పాటు తరచు మంచినీరు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి నరేష్ గౌడ్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం



**తూప్రాన్ మార్చి 28( జనం సాక్షి ):** కాళ్ళ కల్ లో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం ,తల్లి దండ్రులు జ్ఞాపకార్థం తనవంతు విరాళంగా రూ.100111/- ఒక లక్ష ఒక్క వంద ఒక్కరూపాయలు అందజేసినట్లు బీజేపీ నాయకులు నత్తి యాదగిరి ముదిరాజ్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాళ్లకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు వీరబోయిన నరేష్ ముదిరాజ్, కాళ్లకల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నత్తి మల్లేష్ (కరాటే) ఉట్ల. శ్రీశైలం, వూట్ల. రాజు, డిఎన్ రాజు , నత్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులకై పోస్ట్ కార్డు ఉద్యమం

**రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉప అధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్**

**తూప్రాన్ మార్చి 28( జనం సాక్షి):** పెండింగ్ బిల్లు చెల్లించాలంటూ పోస్ట్ కార్డు ఉద్యమం చేస్తున్నట్లు సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప అధ్యక్షుడు కాళ్లకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర స్థాయి పోస్టు కార్డు ఉద్యమాన్ని కాళ్లకల్ పట్టణ కేంద్రంలో పోస్టాఫీసు దగ్గర ముఖ్యమంత్రికి పెండిగు బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డులు పంపారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో నిధులు లేకున్నా అప్పులు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దితే ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెలలుగా సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని అన్నారు. గతంలో పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ అనేక నిరసనలు,ఉద్యమాలు చేసినా శాసనసభలు ఎమ్మెల్యేలు కోరిన ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, సర్పంచులను



పట్టించుకోకక ఆర్థికంగా కుదేలు చేసిందని ద్విజమెత్తారు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని సర్పంచుల పోస్టుకార్డు ఉద్యమం నకు రాష్ట్ర కార్యవర్గం శ్రీకారం చుట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.శాంతి యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను పోలీసు వారిచే అణిచివేయడం తగదని అన్నారు.అక్రమ అరెస్టులకు నిరసనగా పోస్టు కార్డు ద్వారా సర్పంచుల యొక్క గోస ముఖ్యమంత్రికి తెలియజేయడమే లక్ష్యంగా సర్పంచులందరూ పాల్గొన్నట్లు తెలిపారు. అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడంలేదు అని ప్రశ్నించారు. హంగులు,ఆర్భాటాలకు, ప్రకటనల ద్వారా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని,ఆదర్శవంతంగా గ్రామాలను తీర్చిదిద్దిన సర్పంచులను అరెస్టు చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తెలంగాణ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపుణిస్తామని హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన బుద్దా భాగ్యరాజ్



**తూప్రాన్ మార్చి 28( జనం సాక్షి):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోనీ రెండవ వార్డుకు చెందిన అబోతుపల్లి పొండేటి యాదగిరి అప్పులబాధతో, ఆర్థిక సమస్యలతో మరణించిన విష యం తెలుసుకొని ఆయన కుటుంబాన్ని పరామర్శించి సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేసినట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు చందాయిపేట గ్రామ మాజీ సర్పంచ్ భాగ్యరాజ్ తెలిపారు. మృతుని కుటుంబాన్ని పరామ ర్శించి భార్య మహేశ్వరికి సహాయంగా 50 కేజీల బియ్యం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్లు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పర్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి నర్సింగరావు, గుర్రం రాము, గుడిసె సిద్దిరాములు, పోడేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 2 నుండి ధ్వజస్తంభ మహోత్సవాలు



**రాయికోడు, మార్చి 28, (జనం సాక్షి)** మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలోని శ్రీ కోటి పార్థివలింగేశ్వర దేవాలయంలో ఏప్రిల్ 2 నుండి 4 వరకు శ్రీ కాలభైరవ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ పునర్నిర్మాత ఎస్ కే పాటిల్, రాష్ట్రీయ బసవదల్ మండల శాఖ అధ్యక్షులు డి ఈ పవన్ కుమార్ లు తెలిపారు. ఏప్రిల్ 2న దేవాలయంలో పూజ కార్యక్రమాలు,3 న పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం బోనాల ఊరేగింపు 4న కాలభైరవ పూజా అనంతరం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివిధ మఠాల పీఠాధిపతులు హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## ఘనంగా నల్లపోచమ్మ తల్లికి బోనాలు



**రాయికోడ్, మార్చి 28 (జనం సాక్షి)** మండల పరిదిలోని ఇందూర్ గ్రామంలో శ్రీ నల్ల పోచమ్మతల్లి వార్షికోత్సవం సందర్భంగా బోనాల మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగ నిర్వహించారు.ముందుగా అమ్మవారికి అభి షేకం, ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వ హించి భక్తులు నైవేద్యాలు పెట్టి అమ్మవారికి ఒడి బియ్యం మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం డప్పు చప్పుళ్ళ నడుమ శివసత్తుల పునకాలతో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించి మహిళలు అమ్మవారికి బోనా లను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మహంకాళి, ఇందురు సొసైటీ చైర్మన్ హనుమంతు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నర్సింలు, నాయకులు నర్సారెడ్డి తోపాటు వివిధ గ్రామాల భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ డీలర్లు లైసెన్స్‌లను రెన్యువల్ చేసుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్**
**- రాయికోడులో పలు దుకాణాల తనిఖీ**



**రాయికోడు, మార్చి 28, (జనం సాక్షి)** ఫర్టిలైజర్ డీలర్లు ఎప్పటికప్పుడు లైసెన్సు లను రెన్యువల్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ సూచించారు. మండల కేంద్రమైన రాయి కోడు, చిమ్నాపూర్ లో పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన ఏడీఏ సత్యనారాయణ, ఏవో సరిక,తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జెడిఎ శివ ప్రసాద్ మాట్లాడుతూ ఫర్టిలైజర్ డీలర్లు లైసెన్సులను ఎప్పటికప్పుడు డేట్ దాటకుండా రెన్యువల్ చేసుకోవాలన్నారు. రోజువారి ఎరువుల వివరాలను స్టాక్ రిజిస్టర్ లలో తప్పకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి ఎరువుల షాపులో స్టాక్ బోర్డు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏఈఓ లతోపాటు డీలర్లు, తదితరులు ఉన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు.. చలివేంద్రాలు




**ఝరాసంగం,మార్చి 26(జనం సాక్షి):** హన్మన్న పటేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఝరాసంగం మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మన్న పటేల్ కుమారుడు విజయ్ పటేల్ మాట్లాడుతూ.. వేసవిలో చలివేంద్రాలు ఎంత గానో ఉపయోగపడతాయని తెలిపారు. బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగపడతా యని వివరించారు. గత ఐదు సంవత్సరాల నుండి మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవిలో స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్యారవరం తాజా మాజీ ఉప సర్పంచ్ మాణిక్ యాదవ్, సంగమేశ్వర్,ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్యకు సప్తపురి శనిఘాట్ ముస్తాబు



**ఝరాసంగం,మార్చి 28(జనం సాక్షి):** నేడు అమావాస్య సందర్భంగా శ్రీ శనీశ్వరుని ఆలయం ముస్తాబు చేశారు. ఝరాసంగం మండల పరిధిలోని ఏడాకులపల్లి సప్తపురి శనిఘాట్ శనీశ్వరాలయంలో శనివారం శని అమావాస్య వేడుకలను నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లను చేశారు. సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటక మహారాష్ట్రలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. శని అమావాస్యను పురస్కరించుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ రకాల పూజా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భాగంగా ఆలయ ఆవరణలో నిత్య పూజలతో పాటు శని మహా యజ్ఞం, 1108 కలశములతో తైలాభిషేకం, భక్తులే స్వయంగా అభిషేకం చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం వితరణ చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

**న్యాల్ కల్, మార్చి 28, (జనం సాక్షి) :** మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, కట్టుదిట్టంగా కొనసాగుతు న్నాయి. మండల విద్యాధికారి మారుతి రాథోడ్, పరీక్షల నిర్వాహాధికారుల పర్యవేక్షణ లో శుక్రవారం భౌతిక శాస్త్రం పరీక్ష జరిగింది. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను వెళ్లే ముందు నిర్వాహాధికారులు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. మండలం లోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, ఓ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులనులు న్యాల్ కల్, హద్దునూర్, మెటల్ కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మేరకు ఆయా కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 2తో పది పరీక్షలు పూర్తి కానున్నాయి.

## మేఘారెడ్డి అభయ హస్తం ద్వారా ఆర్థికసాయం



**రేవల్లి, మార్చి 28 (జనంసాక్షి)** గోపాల్ పేట్ మండల పరిధిలోని కమాన్ గడ్డకు చెందిన ఆఫీజా(53) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న టౌన్ అధ్యక్షులు శివన్న, గోపాల్ పేట్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శీలా రెడ్డి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అభయ హస్తం ద్వారా బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ప్రకటించారు. ఇట్టి ఆర్థిక సాయం గోపాల్ పేట్ టౌన్ అధ్యక్షులు శివన్న చేతుల మీదుగా అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్.టి.ఐ చైర్మన్ కొంకి రమేష్, కేతపల్లి వెంకటయ్య, మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, కృష్ణయ్య, తెలుగు బాలయ్య, రాములు, వెంకటేష్, నాగరాజు, మల్లేష్, మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ అక్రిడిటేషన్ అందేలా కృషి చేస్తాం

**- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్**



**వనపర్తి బ్యూరో మార్చి 28 జనంసాక్షి**

అర్హులైన జర్నలిస్టుల అందరికీ కచ్చితంగా అక్రిడిటేషన్ కార్డులు అందించేలా కృషి చేస్తామని టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మన్యం, అరుణ్ రాజ్, కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు గౌడ్ మాట్లాడుతూ జర్నలిజం వృత్తిలో ఉంటూ నిజమైన వార్త కథనాలను రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటున్న వారందరికీ యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. అక్రిడిటేషన్ కార్డులను కొన్ని శక్తులు అంగట్లో సరుకుగా మార్చాయని, జర్నలిజం పరువు ప్రతిష్టలను దిగజార్చుతున్న అలాంటి శక్తులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో వెలువడిన అక్రిడిటేషన్ జీవో అప్రాజస్వామికంగా ఉందని కొందరు కోర్టును ఆశ్రయించడం వల్ల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఆలస్యమవుతుందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సీనియర్ పాత్రికేయులతో కూడిన కమిటీ సమావేశమై కొత్త నియమ నిబంధనలు రూపొందించి ప్రభుత్వం ముందు ఉంచడం జరిగిందన్నారు. ఈ నిబంధనలకు అనుగుణంగా ఫీల్డ్ వర్క్ చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు తప్పకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు యూనియన్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫైనాన్స్ మినిస్టర్, అదేవిధంగా హెల్త్ మినిస్టర్‌లను కలిసి జర్నలిస్టులకు హెల్త్ కార్డులు (జెఎచ్‌ఎస్) మంజూరు చేయాలని కోరగా మంత్రులు సానుకూలంగా స్పందించిన విషయాన్ని మధు గౌడ్ గుర్తు చేశారు. అంతేకాకుండా జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించిన ఘనత కూడా వనపర్తి జిల్లాకే దక్కిందన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల కుటుంబాల కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం కావడమే కాకుండా ఇతర జిల్లాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఐజేయు యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, అలాగే వ్యతిరేకం కూడా కాదన్నారు. నిజాలను నిర్భయంగా వార్త కథనాలు రాయడం తప్పు కాదు కానీ, వార్తలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు.

ఇప్పటికే జిల్లాలో మండలాల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవం తంగా పూర్తి చేసుకున్నామని, తాజాగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జర్నలిస్టులు హాజరు కావడం యూనియన్ పై ఉన్న నమ్మకాన్ని మరింత చాటి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటుచేసిన నిర్వాహకులు లక్ష్మణ్, మన్యం, అరుణ్ రాజ్, కుమార్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. డి మాధవ రావు, సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి, పోలిశెట్టి బాలకృష్ణ, ఉషన్న, పౌర్ణారెడ్డి, శ్రీనివాస రావు, కొంతం ప్రశాంత్, రాజు, భాస్కర్, దినేష్, విజయ్, యాదిరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు శివ, అంజి, నరసింహ రాజు, అరుణ్,జిల్లా కేంద్రంలోని జర్నలిస్ట్‌లు పాల్గొని సభ్యత్వం స్వీకరించారు.



## షాది ముబారక్ చెక్కుల అందజేత

**- పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల్ రూరల్ మార్చి 28(జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామ,పట్టణంకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ 40,04,640 రూపాయలు విలువ చేసే చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది,రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం వలన పేద ఇంటి ఆడపడుచులకు లబ్ధి చేకూరుతుందని వారి అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ గౌడ్,జి వేణుగోపాల్, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,జిల్లా సీనియర్ నాయకులు, అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం



**మాగనూర్(జనం సాక్షి):** మా గనూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కళ్యాణ మండపం కొరకు మండల కేంద్రానికి చెందిన క్రీ.శె. కంసాలి బ్రహ్మయ్య చారి తనయుడు సువర్ణ వెంకటేష్ చారీ దంపతులు 51.116 వేల రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ విరాళాన్ని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు వాకిటి వాబయ్య ,కోశాధికారి ఆలం కుంట ఆంజనేయులుకు శుక్రవారం అందజేశారు.

## ఘనంగా జుమ్మాతుల్ విదా

**గద్వాల్ రూరల్ మార్చి 28(జనంసాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అబ్బాస్ మస్జీద్‌లో ఘనంగా జుమ్మాతుల్ విదా పవిత్ర రంజాన్ నెల చివరి శుక్రవారం సందర్భంగా గద్వాల్ పట్టణంలోని అబ్బాస్ మస్జీద్ భక్తులతో కిక్కిరిసిపోయింది. జుమ్మాతుల్ విదా ప్రత్యేక ప్రార్థనల కోసం శుక్రవారం భక్తులు మసీదుకు భారీగా తరలివచ్చారు. అబ్బాస్ మస్జీద్‌లో ఖురాన్ పారాయణం,ప్రత్యేక ఖుత్బా,జుమ్మా నమాజ్ నిర్వహించారు. ముస్లిం పెద్దలు శాంతి,సౌభ్రాతృత్వం,ప్రపంచ శాంతి భద్రత కోసం దువాలు చేసారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి,దేశ సమగ్రతకు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.

## అధికార బాషాగా బంజారా గోర్ బోలి భాష

**- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్**

**ఖిల్లా ఘనపురం, 28, మార్చి (జనం సాక్షి):**



రాష్ట్ర ప్రభుత్వం గోర్ బోలి భాషను అధికార భాషగా గుర్తించి భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేయడం హర్షణీయం అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కి , స్థానిక శాసన సభ్యులు తుడి మేఘ రెడ్డికి గిరిజన ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

## ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

**- సిఐటియు జిల్లా కోశాధికారి కేదార్ శర్మ**

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 28 (జనం సాక్షి ):**



ఆటో కార్మికులకు ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కేదార్ శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి ఏడుపాయల రోడ్డు ఆటో కార్మికులతో సమావేశమై మాట్లాడుతూ ఆటో కార్మికులు గత 16 నెలల కాలం నుండి గిరాకిల్ లేఖ దివాలా తీస్తున్నారు అన్నారు. చదువుకున్న యువతకు ఎలాంటి ఉద్యోగం లేకపోవడంతో ఆటోలు తీసుకొని రోజువారీ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేసిన తర్వాత ఆటో కార్మికుల జీవితాలపై దెబ్బ పడింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని మేనిఫెస్టోలో రాసుకున్నప్పటికీ 16 నెలలు గడిచిన ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయి ఆటో కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. ఆటో కార్మికులు ఆటో నడపకుంటూ ఆ రోజు వరకు వచ్చిన కిరాయిలతోనే రాకపోతే వస్తువులతోనే జీవితం గడుపుతున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసినట్టుగా ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను ఆ బోర్డు ద్వారా ఆటో కార్మికులకు అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆటో కార్మికుని కి ఏదైనా ప్రమాదం జరిగితే అతని కుటుంబం రోడ్డున పడుతుందన్నారు జీవనోపాధి కోసం ఆటో లు నడుపుకుంటున్నారన్నారు. వెంటనే వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు సుధాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్, పాషా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన లింగాల ఎస్ఐ

**లింగాల ,మార్చ్ 28(జనం సాక్షి)**

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలో ఎక్స్ రోడ్ సమీపంలో లింగాల ఎస్ఐ నాగరాజు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డుపైకి వచ్చిన వాహనాలకు సరైన పత్రాలు, ఉండాలని అదేవిధంగా వాహనాలకు ముందు వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండే విధంగా చూసుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడుపుతే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని చెప్పారు. టూ వీలర్ నడిపే వాళ్ళు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అదేవిధంగా మైనర్ పిల్లలకు,టు వీలర్ ఇస్తే వారికి సరేనా అనుభవం లేక చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని , అందువలన రోడ్లపైకి ఎవరైనా మైనర్లు టు వలర్ వెహికల్, ఏ ఇతర వెహికిల్లు నడిపిన వారి తల్లిదండ్రులపై అదేవిధంగా ఆ వాహనంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కావున వాహనదారులు సరైన పత్రాలు ,హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని లింగాల ఎస్సై నాగరాజు తెలిపారు.



## అగ్నివీర్‌కు అభినందనలు



**మక్తల్, మార్చి 28 (జనంసాక్షి)**

భారత ప్రభుత్వ త్రివిధ దళాలలో సైనిక సేవలు చేయుటకు అగ్నివీర్ కు ఎంపికైన బిజ్వార్ గ్రామ యువకుడు యం డి ఇమామ్ పాషాను ఆయన తండ్రి మహబూబ్ అలి ని ధర్మ జాగరణ సమితి జిల్లా నాయకులు దోరోళ్ళ కృష్ణయ్య, జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా, గ్రామస్తులు రాఘవేంద్ర, మహేందర్, చిన్న నర్సింహా, రమేష్, ముబారక్, అన్వార్ తదితరులు శాలువాతో సన్మానం చేసి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు. దేశసేవ చేయుటకు బిజ్వార్ యువకులు ముందుకు రావడం గర్వకారణం అని తెలిపారు. గ్రామంలోని యువత వారిని ఆదర్శం తీసుకొని ప్రతి ఒక్కరూ దేశసేవ చేయుటకు ముందుకు రావాలని తెలిపారు. అగ్నివీర్ లో సేవ చేస్తూ భవిష్యత్తులో ఇంకా గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు.

## వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

**ఝరాసంగం,మార్చి 28(జనం సాక్షి):**

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం నమాజ్ ముగిసిన అనంతరం మండల కేంద్రంలోని మస్జిద్ వద్ద ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు చేతులకు కట్టుకొని శాంతియుతంగా నిరసన తెలియజేశారు.

# మాగనూరు ఘటనకు కారణం మాజీ ఎమ్మెల్యేనే : కాంగ్రెస్



**మక్తల్, మార్చి 28 (జనంసాక్షి)**
మాగనూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాగనూర్ ఫుడ్ పాయిజన్ ఘటనకు మూల కారణం మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అని, గత ప్రభుత్వ హయాంలోనే ఫుడ్ పాయిజనింగ్ జరిగినా అప్పుడే వంట కాంట్రాక్ట్ వ్యక్తులపై చర్యలు తీసుకోలేదని, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అప్పుడే సదరు కాంట్రాక్టర్ ను తొలగించాలని నిరసన తెలిపినట్టు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ పునరావృతం అయ్యేది కాదని అన్నారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆగమేఘాల మీద స్పందించి విద్యార్థులను ఆసుపత్రికి తరలించి సరైన చికిత్స అందించారని, ఈ ఘటనను రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. అభివృద్ధి విషయంలో సహకరించాలని, కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలని, మక్తల్ ప్రాంత అభివృద్ధి కోసం ఎవరు సలహాలు సూచనలు ఇచ్చినా వాటిని ఎమ్మెల్యే స్వీకరిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి పనులపై ఎవరైనా అవాకులు చవాకులు పేలితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, శివరాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, ఫయాజ్, నాయకులు వల్లంపల్లి లక్ష్మణ్, చిన్న నర్సిములు, మందుల నరేందర్, వాకిటి శ్యామ్, రవికుమార్, అశోక్ గౌడ్, శేఖర్, బహదూర్, రాములు, ఆనంద్, రాము, రత్న కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలోకి చేరిక



**మక్తల్, మార్చి 28 (జనంసాక్షి)**
జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలోని యువకులు మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ, కృష్ణ మండలం నాయకులు హన్మంతు నేతృత్వంలో 20 మంది జనసేన పార్టీలో చేరారు. వారికి మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మణికంఠ, హన్మంతు మాట్లాడుతూ హిందూపూర్ గ్రామం నుంచి యువకులు జనసేన పార్టీ కి మద్దతుగా వచ్చినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందించారు. జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన స్థానం కల్పిస్తామని తెలిపారు. జనసేన పార్టీ స్థానిక ప్రజల యొక్క వివిధ సమస్యలపైన పోరాటాలు చేస్తూ పూర్తి స్థాయిలో సమస్యలను పరిష్కారం చూపే విధంగా ప్రజలకి మీ ద్వారా నమ్మకం, భరోసా ఇవ్వాలని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మహేష్ రెడ్డి, అరవింద్, కె మహేష్, యం హుస్సేన్, సురేష్, వీరేష్, బస్వరాజ్, అంజి, యం హన్మంత్, రాఘవేంద్ర తదితరులు చేరారు. జనసేన పార్టీ నాయకులు రామన్న గౌడ్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతి బిజెపితోనే సాధ్యం

**- బిజెపి నాయకులు బోల్గం నరేందర్ గౌడ్**

**కల్వకుర్తి మార్చ్ 28(జనం సాక్షి)**
పల్లె ప్రగతి బిజెపితోనే సాధ్యం అని బిజెపి నాయకులు బోల్గం నరేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉరుకొండ మండలం మాదారం గ్రామంలోని 4వ వార్డులోని సిసి రోడ్లును వార్డు సభ్యులు బొల్గం నరేందర్ గౌడ్ ప్రారంభించారు. మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ కృషితో మాధారం గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర నిధులు కేటాయించడం ఎంతో సంతోషం అని మాదారం గ్రామస్తులు తెలిపారు. రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ తోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నోచుకోని సుస్థిరమైన పాలనతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రంగాల్లో ఉన్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమకూర్చే విధంగా నరేంద్ర మోడీ పాలన ఉంటుంది అని నరేందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.



# నర్సరీల పట్ల ప్రత్యేక శ్రద్ధ

**- అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి**



**ఉర్కొండ మార్చి 28 (జనం సాక్షి):**
నర్సరీల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి తెలియజేశారు. ఉర్కొండ మండలంలోని మాదారం గ్రామంలో శుక్రవారం రోజు చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని ప్రదేశంలో సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని, ఆడా, మగా ఇద్దరికీ సమానంగా కూలీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. కొలతల ప్రకారం పనిచేస్తే రూ.300 కూలీ వచ్చే అవకాశం ఉందని, పనికి వచ్చిన ప్రతి ఒక్కరు ఖచ్చితంగా హాజరు వేయించుకోవాలని కూలీలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో గల నర్సరీని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, లక్ష్మణ్(ఎంపీఓ), నర్సింహా(ఏపీవో), కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి,రోజా (టి ఏ). వెంకటయ్య. (ఎఫ్ ఏ) తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ ఫౌండేషన్‌లో ఎంఎస్ఎన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**అచ్చంపేట మార్చి 28 జనం సాక్షి:**
పట్టణంలోని ఎంఎస్ఎన్ ఎక్స్ లెంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులకు ఐఐటీ ఫౌండేషన్ ఆన్లైన్ పరీక్షలో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించారు. విద్యా సంవత్సరంలో పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశ పెట్టిన ఐఐటి విద్యార్థులకు మెడల్స్, సెరిఫికెట్స్ ఇచ్చారు. ఈ మేరకు పాఠశాల చైర్మెన్ శ్రీ మధుసూదన్ రెడ్డి గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్ సాధించిన ఐఐటి విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటయ్యి. మన్సూర్, సాయిరాం, ఉపాధ్యయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లపై అవగాహన

**శ్రీరంగాపూర్ మార్చి 28 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ఎస్సి పరీక్ష రాసే విద్యార్థిని విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం శ్రీరంగాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో ఎస్ఎస్సి పరీక్ష అయిపోయిన తర్వాత జెడ్పిహెచ్ఎస్ బాయ్స్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్, శ్రీరంగాపూర్ కేజీబీవీ, వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ ,నాగసానిపల్లె జడ్పీహెచ్ఎస్ ,అయ్యవారిపల్లి జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు 156 మంది విద్యార్థులతో సమావేశం అయ్యారు. శ్రీరంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లు తీసుకున్న ప్రతి విద్యార్థికి తెలుగు అకాడమిక్ వారు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం ఉచితంగా పాఠ్యపుస్తకాలు ,ప్రతి విద్యార్థికి ?10,000 స్కాలర్షిప్, ఉచిత అడ్మిషన్స్ ,ఉచిత విద్యాబోధన ,సైన్స్ ల్యాబ్ , సొంత భవనము ,మంచి ఫర్నిచర్ 25 సంవత్సరంలో అనుభవం గల లెక్చరులు ,చే అందించే ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన, ఉచిత మినీరల్ వాటర్ ,అన్ని సౌకర్యాలతో పాటు ఇంటర్మీడియట్ విద్యా అందించబడనని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామర్స్ లెక్చరర్ జె .కురుమూర్తి, సీనియర్ అసిస్టెంట్ వి వెంకటన్న , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను ఓడిస్తారన్న భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదాలు

**- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**



**వనపర్తి,మార్చి28 (జనంసాక్షి):**
అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే దమ్ము లేదని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు చేసిన వాగ్దానాలు ఏఒక్కటీ అమలు చేయనందున, ఛీకొడుతారన్న భయంతోనే స్థానికం మాట ఎత్తడం లేదని అన్నారు. గ్రామ పంచాయతీలు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అస్తవ్యస్థంగా మారాయని, నిధులివ్వకుండా ప్రజల అవసరాలు ఎలా తీరుస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం బూటకమని అన్నారు. రిజర్వేషన్లు ఖరారు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వం, పార్లమె ంటు, పరిధిలో ఉంటుందని తెలిసి కూడా ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాతపెట్టడం ఖాయమని వాకిటి హెచ్చరించారు.

# న్యాల్ కల్‌లోని బీబీఎస్‌లో ఇఫ్తార్ విందు

**న్యాల్ కల్, మార్చి 27 (జనంసాక్షి) :**
అధికార పార్టీ ఆదేశం మేరకు న్యాల్ కల్‌లోని బందేల్లి బ్రదర్స్ ఫంక్షన్ హాల్లో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానికులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు, మైనార్టీ సోదరులు, పలువురు అధిక సంఖ్యలో తరలివచ్చి ఇఫ్తార్ లో పాల్గొన్నారు. కులమతాలకతీతంగా సామూహికంగా ప్రార్థనలు చేశారు. సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కే.భాస్కర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ గౌసో దీన్, పార్టీ శ్రేణులు చంద్రప్ప, రఫీయోద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## జనసేన సేనను పటిష్టం చేద్దాం



**కృష్ణ, మార్చి 28 (జనం సాక్షి):**
మక్తల్ నియోజక వర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేద్దామని ఆపార్టీ నియోజక వర్గం నాయకులు మణికంఠ,హన్మంతు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు ,సిద్ధాంతాలు నచ్చి కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలోని యువకులు భారీ ఎత్తున వారి సమక్షంలో జనసెన పార్టీలో చేరారు. వారికి డాక్టర్ మణికంఠ, కృష్ణ మండలం హన్మంతు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపూర్ గ్రామం నుంచి యువకులు జనసేన పార్టీకి మద్దతుగా వచ్చినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్క రికి పార్టీలో తగిన స్థానం కల్పి స్తామని,జనసేన పార్టీ స్థానిక ప్రజల యొక్క వివిధ సమస్యలపైన పోరాటాలు చేస్తూ పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. ప్రజలకి మీ ద్వారా నమ్మకం ,భరోసా ఇవ్వాలని తెలిపారు.పార్టీలో కొత్తగా చేరిన వారిలో మహేష్,రెడ్డి, అరవింద్, కే.మహేష్, ఎం. హుస్సేన్, సురేష్, వీరేష్, బస్వరాజ్, అంజి,ఎం. హన్మంత్, రాఘవేంద్ర,తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామన్న గౌడ్, బాల్ రెడ్డి,తది తరులు పాల్గొన్నారు.

## 'రాజీవ్ యువ వికాసం'ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.ఏ.రషీద్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పతాకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం ఎ.రషీద్ శు క్రవారం ఒక ప్రకటనలో కోరారు. మైనార్టీలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ద్, జైన్ పార్శి) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపోదించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించిందన్నారు. ఈ పథకం క్రింద మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించినదని తెలిపారు. నారాయణపేట జిల్లలో అర్హత, ఆసక్తి కల వారు ఓబి ఎంఎంఎస్ ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు నిర్ణీత గడువు ఏప్రిల్ 5లోపు తప్పనిసరిగా ఓబి ఎంఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలనీ సూచించారు. అభ్యర్థులు తప్పనిసరిగా నింపిన దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసి, అవసరమైన పత్రాలతో పాటు హార్డ్ కాపీని మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీఓ కార్యాలయం) లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. గత 5సంవత్సరాలుగా మైనారిటి కార్పొరేషన్ ప్రభుత్వం నుండి సబ్సిడీని పొందిన వ్యక్తులు వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులనీ తెలిపారు.

## బార్ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షు డుగా దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ వరుసగా 5వ సారి ఎన్నిక కావడం పట్ల శుక్రవారం విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు డాక్ట ర్ రాంబాబు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఏక ధాటిగా 5 సార్లు బార్ అసోసియేషన్ అధ్య క్షుడు, ఉపాధ్యక్షులుగా దామో దర్ గౌడ్, నందు నామాజీ ఎన్నిక కావడం న్యాయ వాదులకు వారి పట్ల ఉన్న నమ్మ కానికి అద్దంపడుతుందన్నారు. వారికిశుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవా దులు కర్మన్న గౌడ్,రామచంద్ర య్య, భిం రెడ్డి,ప్రవీణ్ నామా జీ,విజయభాస్కర్,శ్రీకాంత్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# పాతబకాయలు చెల్లించి కొత్త రుణాలు పొందాలి

**- పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్**

**చారకొండ, మార్చి 28 (జనంసాక్షి)**
రైతులు తమ పాత బకాయిలను చెల్లించి కొత్త రుణాలు పొందాలని చారకొండ పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ మహాజన సభను శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. 2024-25 సంబంధించిన వసులు, జమ ఖర్చులను సొసైటీ సీఈవో భూత్పూర్ వెంకటయ్య సంఘం సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ మాట్లాడుతూ పాత బాకీలు వసూలు చేసి కొత్తవారికి రుణాలు ఇవ్వాలని అన్నారు. పాత బకాయిలు వసూలు చేయడం వలన సొసైటీ అభివృద్ధి చెందుతుందని అన్నారు. రైతులు



తీసుకున్న తమ పాత బకాయిలను చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు. సొసైటీలో మొత్తం 4,542 మంది సభ్యులు ఉన్నారని అన్నారు. సహకార సంఘంలో ఏప్రిల్ మొదటి వారం నుంచి సభ్యత్వం తీసుకొనుటకు సంఘం సభ్యులతో తీర్మానం చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సొసైటీ ద్వారా రైతులకు రూ. 9 కోట్ల, 7 లక్షల, 62 వేలు రుణాలు ఇచ్చామని ఇప్పటివరకు 60 శాతం వసూలు చేయడం జరిగిందని అన్నారు. 2024-25 గాను దీర్ఘకాలిక రుణాలు రూ.39 లక్షల, 80 వేలు, స్వల్ప కాలిక రుణాలు రూ. 13 లక్షల, 65 వేలు ఇవ్వడం జరిగిందని అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్వల్పకాలిక రుణాలు, చిరు వ్యాపారస్తులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సొసైటీలో 100% కంప్యూటర్ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బత్తిని కృష్ణారెడ్డి, సంఘం సభ్యులు గుండె కొండలయ్య గౌడ్, ఎగిరిశెట్టి జగన్మోహన్, రంగినేని నిర్మల్ రావు, పుప్పాల పర్వతాలు, రామావత్ పాండు, పగిళ్ల సత్యం , సొసైటీ సీనియర్ అసిస్టెంట్ భీమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నాయకున్ని పరామర్శించిన గువ్వల బాలరాజు



**ఉప్పునుంతల మార్చి 28, జనం సాక్షి :**
రోడ్డు ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న లతీపూర్ గ్రామానికి చెందిన మాజీ డిప్యూటీ సర్పంచ్ రవిని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు బాలునాయక్ , లతీపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన

**శ్రీరంగాపూర్ మార్చి 28 (జనం సాక్షి).**
బాలల హక్కులు, రక్షణ చట్టాలపై మహిళ, శిశు సంక్షేమ శాఖ వనపర్తి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు శుక్రవారం నాడు శ్రీరంగాపూర్‌లో అవగాహన కల్పించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి సోషల్ వర్కర్ యం. నరేందర్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సర్వీసులు,అత్యవసర సమయంలో బాలల కోసం ఉపయోగించే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్లు 1098,112,100 అంశాలపై వివరించారు. ఈకార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సుపెరువైజర్ అశోక్ కుమార్,రెండు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్స్ ,ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.




## శోభాయాత్ర గోడ పత్రికలు విడుదల



**మక్తల్, మార్చి 28 (జనంసాక్షి)**
ఏప్రిల్ 12వ తేదీ శనివారం జరగబోయే వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర గోడ పత్రికను విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మక్తల్ ప్రఖండ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా స్థానిక మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ రామ గ్రామోత్సవాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ గ్రామోత్సవ గోడపత్రిక ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్త హిందూ బంధువులకు విశ్వ వసు ఉగాది నామ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరామనవమి సందర్భంగా గ్రామ గ్రామాన శ్రీ రామ కళ్యాణం యువకులు కోలాటం భజన సంకీర్తన బైక్ ర్యాలీలు చేసుకుంటూ కళ్యాణ సమయానికి అక్కడికి చేరుకోవాలని తెలిపారు. హనుమాన్ విజయోత్సవ సందర్భంగా వీర హనుమాన్ విజయోత్సవ శోభ యాత్ర శోభాయాత్రలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి పాలమూరు జిల్లా మాసపత్రిక కన్వీనర్ హనుమంతు నారాయణపేట జిల్లా సహకార దర్శి భాస్కర్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు ఆశప్ప, బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా సహా సంయోజక్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, సహా సంయోజక్ మూర్తి, ప్రఖండ సప్తా యిక్ మిలన్ సంయోజక్ నాగరాజ్, సురక్ష ప్రముక్ అక్షయ్, మండల సురక్ష ప్రముఖ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమిని ఘనంగా నిర్వహించాలి

**- విశ్వహిందూ పరిషత్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
దేశవ్యాప్తంగా ఉగాది మార్చ్ 30వ తేదీ నుండి శ్రీ హనుమాన్ విజయోత్సవ దినం ఏప్రిల్ 12 వరకు శ్రీరామ ఉత్సవాలు జరపాలని నిర్ణయించారని నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాంబాబు,కన్న శివకుమార్, పట్టణ అధ్యక్ష, కార్య దర్శులు మురళి భట్టాడ్ కడదాసు ప్రవీణ్‌లు శు క్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా వాడవాడలా శ్రీరామ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే హనుమాన్ చాలీసా పారాయ ణంలో భాగంగా ఈనెల 29న అల్లా హరిజనవాడలోని ఆంజనేయ స్వామి దేవాల యంలో సాయంత్రం 7 గంట లకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందని హిందూ బంధువుల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి : ఎస్ఐ



**పాపన్నపేట,మార్చి 28(జనంసాక్షి):**
యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌ల జోలికి వెళ్ళి నష్టపోయి చివరకు దిక్కుతోచని పరిస్థితిలో ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెట్టింగ్ లు గేమ్ ల జోలికి వెళ్ళి మంచి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని యువత కు సూచించారు.ఐపిఎల్ మ్యాచ్ లు జరుగుతున్న సందర్భంగా ఆర్థికంగా నష్టపోవద్దన్నారు.ఈ ఆన్ లైన్ మోసాలకు,బెట్టింగ్ లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ వెల్లడించారు.

# పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలి

**- చారకొండలో పది పరీక్ష కేంద్రం తనిఖీ చేసిన డీఈవో రమేష్ కుమార్**



**చారకొండ, మార్చి 28 (జనంసాక్షి)**
పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలని డీఈవో రమేష్ కుమార్ ఆదేశించారు. చారకొండ మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈనెల 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, నేడు జరిగిన ఫిజికల్ సైన్స్ పరీక్షను కూడా జిల్లాలో ప్రశాంతంగా వహించడం జరిగిందని డిఇఓ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 60 పరీక్ష కేంద్రాలలో 10,584 మంది విద్యార్థులకు గాను 10,556 మంది విద్యార్థులు హాజరయ్యారు. 28 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటలకు చారకొండ పోలీస్ స్టేషన్ నుంచి జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్మెంట్ అధికారులతో నేటి పరీక్షల నిర్వహణపై సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చీఫ్ సూపరింటెండెంట్లు తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల్లోని రూములను సందర్శించి సిబ్బందికి రోజువారి సూచనలు అందించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లను అనుమతించారాదని ఆయన స్పష్టం చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయని, జిల్లాలో మిగిలిన రెండు పరీక్షల నిర్వహణ సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం చారకొండ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహుల, మండల విద్యాధికారి ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# రేవంత్ రెడ్డి, మంద కృష్ణ చిత్ర పటాలకు పాలాభిషేకం



**చేర్యాల మార్చి 28 (జనంసాక్షి) :** ఎస్సీ వర్గీకరణ చేయడం పట్ల ఆది జాంబవ కుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కమలాయపల్లి గ్రామంలో అధ్యక్షుడు సింగపాక మల్లయ్య, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ శంకరాచారి ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావుకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంధమాల లక్ష్మీ యాదగిరి, గందమాల కనకయ్య, సింగపాక బాలయ్య, ఆరుట్ల కనయ్య, గంధమల్ల శ్రీనివాస్, కనకయ్య, బాలరాజ్, కిష్టయ్య, బిక్షపతి, బాల నరసయ్య, సూర్య, మణెమ్మ పాల్గొన్నారు.

# బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి

**రేవల్లి, మార్చి 28 (జనంసాక్షి)**
బైకు అదుపుతప్పి కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన గోపాల్ పేట్ మండలంలో చోటు చేసుకుంది. నర్సింగాయపల్లి గ్రామానికి చెందిన దేవర్ల కిష్టయ్య తన సొంత పనిమీద శ్రీనివాసపురం గ్రామానికి తన టీవీఎస్ ఎక్సెల్ బైక్ పై వెళ్లి తిరిగి తన గ్రామానికి వస్తుండగా, మార్గమధ్యలో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ దగ్గర తన టీవీఎస్ బైక్ ను అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి అదుపుతప్పి రోడ్డు పక్కన కింద పడిపోగా, తలకు చెవికి బలమైన రక్త గాయాలయ్యాయి. వెంటనే వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రి, హైదరాబాద్ కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 08:30 గంటలకు చనిపోయాడు. భార్య ఈధమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# పెరిగిన ఎండల తీవ్రత జాగ్రత్తలు పాటించాలి

**- ప్రభుత్వ వైద్యధికారి రవి కిరణ్**



**నార్సింగి, మార్చి 28, (జనంసాక్షి) :** ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నార్సింగి మండల ప్రభుత్వ వైద్యాధికారి రేఖ, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ వైశాలిలు సూచించారు. నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ మండలంలో 40 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగ వద్దని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావలసి వస్తే రక్షణ చర్యలు చేపట్టాలని తల పైన క్యాప్, లేదా తలపాగా చుట్టుకోవడం లాంటివి చేయాలని సూచించారు. ఉపాధి హామీ, ఎండలో పనులు చేసేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బ తగలకుండా చూసుకోవాలన్నారు.

# ఎఫ్‌పిఓను సందర్శించిన నాబార్డ్ డీడీఎం నిఖిల్ రెడ్డి



**చిలప్ చేడ్/మార్చి/జనంసాక్షి :** మండలంలోని ఎఫ్‌పిఓ రైతు ఉత్పత్తిదారుల సంఘంను నాబార్డ్ డిడిఎం నిఖిల్ రెడ్డి శుక్రవారం నాడు సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం అభివృద్ధికి,తగు సూచనలు చేశారు. గత మూడు సంవత్సరాల ఆర్థిక లావాదేవీలను సమీక్షించారు. రాబోయే రోజుల్లో ఎఫ్‌పిఓ ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానని ఆర్థిక ఇబ్బందులు లేకుండా ,చూస్తానని తెలియజేశారు. ఎఫ్‌పిఓ ఆర్థిక అభివృద్ధి కోసం తగు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఓ రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎండి, యాసిన్. ఉపాధ్యక్షులు, నారాయణ కార్యదర్శి, జీ .గోపాల్ రావు, డైరెక్టర్ జి. పోచయ్య, వీ, శ్రీనివాస్ రెడ్డి, దశరథ్, యం. సుభాష్, బీ. శ్రీశైలం. వినోద్. రైతులు పాల్గొన్నారు.

# జమ్ములమ్మ దేవస్థానము హుండీల లెకింపు



**గద్వాల్ రూరల్ మార్చి 28(జనంసాక్షి) :**
శ్రీ జమ్ములమ్మ,పరశురామస్వామి దేవస్థానము హుండీల లెకింపు 65 రోజులకు మొత్తం 27,78,778 రూపాయలు ఆదాయం వచ్చినవని ఇందులో నోట్ల ద్వారా 25,45,700 రూపాయలు,నాణెముల ద్వార 2,33,078 రూపాయలు వచ్చినవి.మిశ్రమ బంగారం 000-027-000మరియు మిశ్రమ వెండి 000-640-000 వచ్చినట్లు తెలిపారు. గత సంవత్సరం ఇదే సమయానికి గాను 27,28,039 రూపాయలు వచ్చినవి.ప్రస్తుతం గత సంవత్సరం కంటే హుండీల ద్వారా ఆదాయము సుమారు 50,739 రూపాయలు అధికంగా వచ్చినట్లు తెలియజేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకురాలు వెంకటేశ్వరి,గద్వాల డివిజన్ ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.పురెంధర్ కుమార్, ఆలయ చైర్మన్ వెంకట్రాములు,ఆలయ కమిటీమెంబర్లు, యునియన్ బ్యాంకు అధికారులు శ్రీకాంత్ రెడ్డి, ఎస్.సుధాకర్,ప్రమోద్ ఆఫీస్ అసిస్టెంట్,భక్తులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**- మండల అధ్యక్షులు కేఎం నారాయణ**



**మహమ్మదాబాద్, మార్చి28 (జనంసాక్షి) :**
పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పరిగి నియోజకవర్గంలోని మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం.నారాయణ అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నియోజకవర్గ ప్రజల తరఫునుండి ప్రభుత్వానికి శుక్రవారం ఓ ప్రకటనలో వినతి తెలిపారు. రామ్మోహన్ రెడ్డి నియోజకవర్గానికి అప్రతిహత సేవలు చేస్తున్నారని తమ నియోజకవర్గనికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# పవిత్ర మాసం రంజాన్

**- మైనారిటీ సోదరిమనులకు 200 కుట్టు మిషన్లను అందజేస్తాం**
**- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి**




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 28(జనంసాక్షి):**
రంజాన్ మాసం పవిత్ర మాసం అని శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిష్టతో కఠిన ఉపవాసాన్ని ఆచరిస్తారని పేర్కొన్నారు. ఈ రంజాన్ మాసం సమాజంలో సామరస్యాన్ని, సంతోషాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొదిస్తుందని తెలిపారు. కులమతాలకు అతీతంగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీ సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి సంక్షేమం కొరకు ప్రభుత్వం తోడ్పడుతుందని తెలియజేశారు.అలాగే మైనారిటీ సోదరిమనులకు 200 కుట్టు మిషన్లు ప్రభుత్వం తరపున అందజేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్ శ్రీను, ఆర్డీవో, తహసీల్దార్, డీఎస్పీ,ఎస్ఐ, మున్సిపాలిటీ కమిషనర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, నాయకులు తిరుపతి గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల్లో మెనూ అమలు చేయాలి



**మల్దకల్ మార్చి 28(జనంసాక్షి) :** అంగన్వాడీల్లో మెనూ అమలు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని సునంద ఆదేశించారు. శుక్రవారం నాడు మల్దకల్ ప్రాజెక్టు పరిధిలో మల్దకల్ మండల అంగన్వాడీ టీచర్లకు సెక్టార్ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల కారణంగా 8 గంటల నుండి 12-30 వరకు పిల్లలకు భోజనం పెట్టి ఇంటికి వదిలిపెట్టాలి,మధ్యాహ్నం అంగన్వాడి టీచర్లు అంగన్వాడి సెంటర్లో పెండింగ్ రికార్డులు, సర్వే అప్డేట్ వివరాలు నమోదు చేసుకోవడం, ఆన్లైన్ నమోదు, ప్రీస్కూల్ మెటీరియల్ తయారు చేసుకోవడం, వంటి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. 65 సంరాల ఆరోగ్య పరీక్షల ఆధారంగా వాలంటరీ రిటైర్మెంట్ అవకాశం కల్పించడం పై అవగాహన కల్పించాలని అంగన్వాడికు వివరించారు.ఏడు నుంచి మూడు సంవత్సరాలు సంవత్సరాల పిల్లల వివరాలను పౌష్టికార పంపిణీ కోసం పోషన్ ట్రాకర్ ఆప్ లో ఆధార్ తో అనుసంధానిస్తూ ఫేస్ క్యాప్చర్, 100% పూర్తిచేయాలని అన్నారు. పుట్టిన వెంటనే పిల్లలందరికీ ఆధార్ నమోదు చేయించేలా అంగన్వాడి టీచర్లు నమోదు చేయించాలి, తదితర అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ సిడిపిఓ హేమలత, సూపర్వైజర్ నాగరాణి, వాసంతి,బ్లాక్ కోఆర్డినేటర్ శశికళ పాల్గొన్నారు.

## చండికంబా ఆలయంలో హుండి చోరీ



**శివ్వంపేట మార్చి 28 (జనంసాక్షి) :** మండల పరిధిలోని చండి గ్రామ శివారులో గల చండికమాత అమ్మవారి ఆలయంలో చోరీ జరుగగా హుండీ దొంగలించిన ఘటన ఆలస్యంగా వేలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం గ్రామం లోని చండీకంబా అమ్మవారి ఆలయం లో దొంగతనం జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు మూడు రోజుల క్రితం ఆలయంలోకి ప్రవేశించి హుండి నీ దొంగలించరని, అలాగే గురువారం అర్ధరాత్రి సీసీ కెమరాలను ధ్వంసం చేశారుని చెప్పారు. ఈ చోరీ విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం దేవాలయం వద్దకు చేరుకొని విచారణ చేపట్టారు. హుండీ లో నగదు ఎంతా, ఎప్పుడు జరిగింది, హుండీని ఆపహరించిన వ్యక్తులు స్థానికుల లేక ఇతర ప్రాంతాల నుంచి వచ్చారా అనే కోణాలలో పోలీసులు విచారణ చేపట్టారు. ఇంకా చోరీ విషయం యొక్క పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది కాబట్టి విచారణ కొనసాగిస్తున్నట్టు స్థానిక పోలీస్ లు తెలిపారు.

## నవోదయకు విద్యార్థులు ఎంపిక





**మునిపల్లి మార్చి 28 (జనం సాక్షి) :** మునిపల్లి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నవోదయ పరీక్షల ఫలితాల్లో మునిపల్లి మండలం తాటిపల్లి గ్రామం లో గల యునైటెడ్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు మఠం శ్రీనిధి, పల్లె మనుతేజ్ నవోదయకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఈ స్కూల్ కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# చలివేంద్రం ప్రారంభించిన బి వెంకటేష్





**కృష్ణ, మార్చి 28 (జనం సాక్షి):** కృష్ణ మండలం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో చలివేంద్రంను తహశీల్దార్ బి.వెంకటేష్ శుక్రవారం ప్రారంభించారు. కార్యాలయాలకు వివిధ పనులు నిమిత్తం, పనులు కోసం వచ్చిన ప్రజలకు తమ దాహార్తి తీర్చడానికి తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది సహకారంతో చలివేంద్ర ఏర్పాటు చేశానన్నారు. రోజు,రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచు కొని ప్రతి కార్యాలయానికి వచ్చే ప్రజలకు చలివేంద్ర ఎంతో ఉపయోగ పడుతుందనీ అన్నారు. ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఈ సందర్భంగా తాహసిల్దార్, సిబ్బందికి అభినంద నలు ప్రజలు తెలిపారు. తహసిల్దార్ బి వెంకటేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్నాథ్, సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్ రెడ్డి, డి రాజు జూనియర్ అసిస్టెంట్, రెవెన్యూ సిబ్బంది, జే హుసే నప్ప, ఇందుపూర్ శివరాజప్ప పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు వరం, రాజీవ్ వికాస్ పథకం

- షేక్ సర్ఫ్రారాజ్



**కృష్ణ, మార్చి 28 (జనం సాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు అవుతున్న రాజీవ్ వికాస్ పథకం నిరుద్యోగ యువతకు వరం అని కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు షేక్ సర్ఫరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కోసం 4లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. మండల యువతి, యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకంలో భాగంగా అన్ని కులాల వారు సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని అన్నారు. అర్హత ఉన్న వాళ్ళందరూ ఏప్రిల్ 5 తేదీ లోపు ధరకాస్తు చేసుకోవాలని కోరారు.

## శ్రీ చైతన్య స్కూల్‌ని వెంటనే సీజ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ





**చేర్యాల (జనంసాక్షి) మార్చి 28 :** అక్రమంగా నడుపుతున్న శ్రీ చైతన్య స్కూల్ ని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ చైతన్య స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ.. చేర్యాల పట్టణంలోని శుభోదయ ను స్కూల్ ఎలాంటి పర్మిషన్ లేకుండా శ్రీ చైతన్య స్కూల్ అని అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులకి అడ్వాన్స్ టెన్త్ క్లాసులు జరుపుతూ వచ్చే సంవత్సర పాఠ్య పుస్తకాలని ఇప్పుడే కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులని ఇబ్బందులకి గురి చేస్తున్నారు. ఈ శ్రీ చైతన్య స్కూల్ పై అనేక సార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు ఇచ్చిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం ముమ్మాటికి సిగ్గుచేటని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి చేర్యాల పట్టణంలోని శుభోదయ స్కూల్లో అక్రమంగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా శ్రీ చైతన్య పేరుతో అడ్మిషన్లు చేస్తూ నాన్ క్వాలిఫైడ్ వారితో అడ్వాన్స్ టెన్త్ క్లాసెస్ చెప్పున్న పాఠశాల యాజమాన్యంపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి లేని పక్షాన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు రాకేష్, సంజు, శివ, రాజు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో దొంగతనం



**మల్దకల్ మార్చి 28 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మండలపరిధిలోని అమరవాయి గ్రామం సమీపంలో ఉన్న పెట్రోల్ బంకులో గురువారం అర్ధరాత్రి దొంగలు పడారు. బొలెరో వాహనంలో ఆ ఏడుగురు వ్యక్తులు వచ్చి ఇనుప రాడ్లతో పెట్రోల్ బంకు అద్దాలను కంప్యూటర్లను డిస్కును,సీసీ కెమెరాలను పగలకొట్టి రూ.లక్ష 40,000 అపహరించుకుపోయారు. డ్యూటీలో ఉన్న వ్యక్తిని కొట్టి డిస్కో ఉన్న డబ్బులను తీసుకెల్లి పరారయ్యారు. శుక్రవారం పెట్రోల్ యజమాని గంగాధర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా గద్వాల సీఐ టంగుటూరి శీను,ఎస్ఐ అబ్దుల్ సుకుర్,పోలీసులు విచారణ చేసి వెల్లిపోయారు. జిల్లావ్యాప్తంగా పాలు పెట్రోల్ బంక్‌లో దొంగతనాలకు పాల్పడ్డారు. దొంగలు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## మృతుడి కుటుంబానికి సీపీఎం ఆర్థిక సాయం



**చేర్యాల మార్చి 28 (జనంసాక్షి) :** చేర్యాల మండలం శభాష్ గూడెం లో నిరుపేద కుటుంబానికి చెందిన భీమనపల్లి గణేష్ శుక్రవారం అకస్మాత్తుగా గుండె పోటుతో చనిపోవడంతో పార్టీ గ్రామ కమిటి తరుపున మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటి సభ్యులు నాగపురి కనకయ్య, శాఖ కార్యదర్శి రమేశ్, గందల బాలు, దాసరి కనకయ్య, ప్రకాష్, సురేష్, సంపత్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- సిడిపిఓ హేమ భార్గవి**

**తూప్రాన్, మార్చి 28 (జనంసాక్షి) :** గర్భిణీలకు తల్లులకు పిల్లలకు క్వాలిటీ, క్వాలిటీ మెనూ ప్రకారం భోజనం అందించాలని నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవి ఆదేశించారు. తూప్రాన్ పరిధిలోగల తూప్రాన్అంగన్వాడి కేంద్రం లో సెక్టార్ సమావేశము నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించాల నీ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. తల్లులకు, పిల్లలకు క్వాలిటీ క్వాంటిటీ, మెనూ ప్రకారం ఆరోగ్య లక్ష్మి భోజనం అందించాలని భోజనం విషయంలో నిర్లక్ష్యం సహించేది లేదని హెచ్చరించారు. ఆన్లైన్ రిపోర్ట్స్ అన్ని ఎప్పటికప్పుడు కరెక్టుగా చేసుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు గాని ఇల్లీగల్ అడాప్షన్స్ గాని జరగకుండా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి అని తెలియజేశారు. ఈ సమావేశానికి సెక్టార్ సూపర్వైజర్ శివకుమారి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.






# మహిళ కేసులో వ్యక్తికి జీవిత ఖైదీ

ఈ క్రమంలో 2016 నవంబర్ 20న మధ్యాహ్నం సమయంలో మహిళ ఇంట్లో పత్తి గిల్లుతూ ఉండగా నిందితుడు చాకలి వేంకటన్న ఇంటికీ వచ్చి మహిళ వేరే వాళ్ళతో తిరుగుతుందన్న కోపం తో బూతులు తిడుతూ చంపుతానని బెదిరిస్తూ ఇంట్లో ఉన్న కిరోసిన్ ను మహిళ పై పోసి అగ్గిపుల్ల గీసి అటించి పారిపోయాడు. మంటల్లో అరుస్తున్న ఆ మహిళను చుట్టూ ప్రక్కల ఇండ్ల వాళ్లు చూసి మంటలు ఆర్పి అంబులెన్స్‌లో హాస్పటల్‌కు పంపించారని, తనను చంపాలనే ఉద్యేశం తో కిరోసిన్ పోసి నిప్పంటించిన వెంకటన్నపై తగు చర్యలు తీసుకోవాలని హాస్పటల్‌లో చికిత్స పొందుతూ అదే రోజు స్టేట్మెంట్ ఇవ్వగా ఫిర్యాదుపై ధరూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించారు. తరువాత మహిళ 2016 డిసెంబర్ 15న గద్వాల కోర్టు జడ్జీ ముందు మరణ వాంగ్మూలం ఇచ్చి మరణించడం జరిగిందనీ, అనంతరము విచారణ చేపట్టిన అప్పటి డి.ఎస్పి బాలకోటి విచారణలో నిందితుడు చాకలి వేంకటన్న మహిళపై కిరోసిన్ పోసి నిప్పంటించినట్లు తేలడంతో నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగిందనీ , పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందనీ, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాను సారం డి.ఎస్పి వై. మోగిలయ్య సూచనలతో మహబూబ్ నగర కోర్టులో కేసు ట్రయల్ సమయంలో గద్వాల సిఐ టి. శ్రీను, ధరూర్ ఎస్సై శ్రీ హరి కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేయడం జరిగిందనీ, అడిషనల్ అండ్ సెషన్స్ కోర్టు మహబూబ్ నగర్ లో కేసు విచారణ జరిగిందనీ, శుక్రవారం అడిషనల్ అండ్ సెషన్స్ కోర్టు మహబూబ్ నగర్ జడ్జి శారదా దేవి ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్థుడిపై నేరం రుజువైనందున నిందితుడు చాకలి వెంకటన్న కు జీవిత కాల జైలు శిక్ష, 10 వేల రూపాయాల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. నేరస్థుడి కి జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్ . హెచ్. రాజేశ్వర్ రావు,కోర్టు లైజనింగ్ అధికారి ఏ .ఎస్సై నర్సింహులు సహకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నిందితుడికి శిక్ష పడటం లో కృషి చేసిన కేసు ఇన్వెస్టిగేషన్ అధికారులు అయిన అప్పటి డి.ఎస్పి బాలకోటి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రావు, ప్రస్తుత డి .ఎస్పి వై.మోగిలయ్య, సీఐ టి.శ్రీను,ఎస్సై శ్రీహరి,కోర్టు లైజనింగ్ ఏ.ఎస్సై కె .నర్సింహులు, ధరూర్ కోర్టు కానిస్టేబుల్ గజేంద్ర లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# గంజాయి పట్టివేత




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** జిల్లా పరిధిలోని సింగారం చౌరస్తాలో అనుమానాస్పదంగా కనిపించడంతో ఆ వ్యక్తిని తనిఖీ చేయడంతో ఆ వ్యక్తి దగ్గర గంజాయి ఉండడంతో పట్టుకోవడం జరిగిందని నారాయణపేట ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ అన్నారు. ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ సింగారం చౌరస్తాలో మల్లప్ప అనే వ్యక్తి దగ్గర గంజాయి పట్టుకోవడం జరిగింది, గ్రామం గుంజనూరు గురుమిట్కల్ తాలూకా యాదగిరి జిల్లాకు చెందిన వ్యక్తి నారాయణపేట పట్టణంలోని కొందరికి అమ్మడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో పట్టుకోవడం జరిగిందని, జిల్లా కోర్టుకు తీసుకెళ్లి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. ఈ దాడులో ఎక్సైజ్ ఎస్సై గురువయ్య, శిరీష,ఖజా పాషా, శంకరయ్య బాలరాజ్ రామ్ రెడ్డి సంతోష్ సురేష్ నరేష్ కృష్ణవేణి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# టీజీఆర్‌జెసి సెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ బి శ్రీనివాస్**



**మానవపాడు, మార్చి 28 (జనం సాక్షి )** టిజిఆర్‌జెసి సెట్ 2025 ప్రవేశాల కోసం పదవ తరగతి బాల బాలికలు దరఖాస్తులు చేసుకోవచ్చుని.. బీచుపల్లి గురుకుల బాలుర విద్యాలయం జూనియర్ కళాశాల, ప్రిన్సిపాల్ కన్వీనర్ బి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, గ్రూపులకు గాను ప్రవేశ అర్హత పరీక్ష కోసం ఆసక్తిగల పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చుని పేర్కొన్నారు. బాలికలు బాలురు కలిపి 35 తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. ఇందుకోసం tgrjc.cgg. gov. in వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చుని సూచించారు.

# మదన్ రెడ్డిని కలిసిన పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**శివ్వంపేట, మార్చి 28 (జనంసాక్షి) :** రాజకీయ దురంధరుడు, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అయితే రాజిరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని మదన్ రెడ్డి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మదన్ రెడ్డి యొక్క ఆరోగ్యం, యోగక్షేమాలపై రాజిరెడ్డి ఆయనను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, గిరిజన నాయకులు రవినాయక్ తదితరులు ఉన్నారు.

# అర్ధరాత్రి హోటల్లో చోరీ

**రేవల్లి, మార్చి 28 (జనంసాక్షి)** హోటల్లో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గోపాల్ పేట్ మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన కావలి శీను తండ్రి బక్కయ్య, గ్రామ సమీపంలోని కేజీబీవీ స్కూల్ గేట్ దగ్గర హోటల్ పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు రాత్రి సమయంలో పదిన్నర గంటల సమయంలో షాప్ బంద్ చేసి ఉదయం తెల్లవారుజామున 6 గంటలకు ఓపెన్ చేస్తూ ఉండేవాడు. రోజు మాదిరిగానే తేదీ 27-3-2025 నాడు రాత్రి సమయంలో హోటల్ జాలి డోరు లోపల నుండి మూసి తాళం వేయలేదు. మరుసటి రోజు ఉదయం 6 గంటల సమయంలో చూడగా షాప్ లో ఉన్న దాదాపు 5 లీటర్ల పెట్రోలు, షాప్ లో గల నగదు 8500/- ఒక ఫోన్ ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. శీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పెట్ ఎస్సై నరేష్ కుమార్ తెలియజేశారు.

# ఉపాధి హామీ పనులపై సమీక్ష

**చిన్నంబావి, మార్చి 28, (జనం సాక్షి)** చిన్నంబావి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి ఉపాధి హామీ పనులను వేగవంతం చేయడంపై అవగాహన కల్పించాలని ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో ఇంటి పన్ను వసూలు పూర్తిచేయాలని, వసూలు చేసి పన్నును చలానా ద్వారా ట్రెజరీ నందు జమ చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో రమణారావు, ఎంపీఓ రామస్వామి, ఏపీవో శేఖరయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

